క్లుప్తంగా

సరస్వతీ మాతకు వీణ నాదార్చన



పాత గుంటూరు: వసంత పంచమి సందర్భంగా బ్రాడీపేటలోని శ్రీ భారతీ సంగీత నిలయంలో గురువారం శ్రీ సరస్వతీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, తెల్ల కలువలతో విశేష పూజలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు భారతీదేవి బృందం అమ్మవారికి వీణ నాదార్చన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

మండల్ విగ్రహావిష్కరణ



నెహ్రూనగర్: మండల్ కమిషన్ నివేదికలోని పూర్తి సిఫార్సుల్ని అమలు చేయాలని మండల్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు తోట కోటేశ్వర రావు ప్రభుత్వాన్ని కోరారు. 74వ రిపబ్లిక్ డేను పురస్కరించుకొని శ్రీనగర్‌లో గురువారం బీపీ మండల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది వై. కోటేశ్వరరావు (వై.కె) మాట్లాడుతూ మండల్ సిఫార్సుల సాధన కోసం కార్యాచరణతో బీసీలంతా ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు రమణయ్య, మురళీకృష్ణ, భగత్‌సింగ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



గుంటూరు మెడికల్: సూట్స్ కేర్ నెట్‌వర్క్, తులసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అరండల్‌పేటలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) అమరావతి చాప్టర్ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ ప్రిన్స్ అభిషేక్ మాట్లాడుతూ బిజీ జీవితం, మానసిక ఒత్తిడి వల్ల 30 సంవత్సరాలకే బీపీ, షుగర్ గుండె జబ్బులు వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఐసీఎస్ఐ అమరావతి చాప్టర్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ సీఎస్ శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు సీఎస్ నాగరాజ్ కుమార్, కార్యదర్శి సీఎస్ కె. విజయ్ కుమార్, తులసీ హాస్పిటల్ క్లినికల్ న్యూట్రీషియన్ సుధారాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధిత సిగిరెట్లు స్వాధీనం



లక్ష్మీపురం: గుంటూరు రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారం– 4లో థర్మాకోల్ బాక్స్‌లలో రూ.3.75 లక్షల విలువ చేసే నిషేధిత సిగిరెట్లను ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్పీఎఫ్ సీఐ రామయ్య గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాల్ని వెల్లడించారు. రైల్వే స్టేషన్‌లో మంగళవారం రాత్రి సిబ్బందితో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో థర్మాకోల్ బాక్స్‌లలో హౌరా–బెంగుళూరుకు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు తరలించేందుకు ప్లాట్‌ఫారం నంబర్–4లో మీద ఐదు బాక్స్‌లు కన్పించాయి. వాటికి సంబంధించిన బిల్లులు అనుమానాస్పదంగా ఉండటంతో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. బాక్స్‌ల్లో నిషేధిత సిగిరెట్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని పార్సిల్ కార్యాలయాన్ని ఆర్పీఎఫ్ సిబ్బంది తరలించి, బుధవారం కస్టమ్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి ప్యారిస్ బ్రాండ్ సిగిరెట్లుగా గుర్తించారు. పార్సిల్‌కు సంబంధించిన వారి వివరాల సమాచారం సమగ్రంగా లేక పోవడంతో కేసు నమోదు చేసి, సిగిరెట్లను కస్టమ్స్ అధికారుల బృందానికి అప్పగించినట్లు ఆర్పీఎఫ్ సీఐ రామయ్య తెలిపారు. నిషేధిత సిగిరెట్లను సరఫరా చేస్తున్న వారికోసం ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

జొన్నలగడ్డలో ఉచిత కర్రసాము, కత్తిసాము శిక్షణ

గుంటూరు రూరల్: ప్రాచీన రక్షణ విద్యలతో పాటు మన సంస్కృతిలో కర్రసాము, కత్తిసాము భాగమని శిలంభం ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) సెక్రటరీ శివాజీవర్మ తెలిపారు. జొన్నలగడ్డలో గురువారం ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కర్రసాము, కత్తిసాము శిక్షణ తరగతుల్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శివాజీవర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ప్రతి వీటిని నేర్చుకొనేవారని, నేడు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని తెలిపారు.

భారత రాజ్యాంగం సమున్నతం.. సర్వోన్నతం

నెహ్రూనగర్: ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం ఉన్నతమైనదని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో 74వ రిపబ్లిక్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఎంతో శ్రమించి ఉన్నతమైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.కార్యక్రమంలో నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మొహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, అదనపు కమిషనర్ పెద్ది రోజా, డెప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, ఎస్ఈ భాస్కర్, సిటీప్లానర్ మూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన సచివాలయ కార్యదర్శులకు, కార్మికులకు సేవా పురస్కారాలు అందజేశారు.



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి , మాణిక్య వరప్రసాద్ , ఎమ్మెల్యే గిరిధర్, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ లాలుపురం రాము, మిర్చి యార్డు చైర్మన్ ఏసురత్నం తదితరులు

గుంటూరు జీజీహెచ్‌లో వేడుకలు

గుంటూరు మెడికల్ : గుంటూరు జీజీహెచ్‌లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మశ్రీ , మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కంచర్ల సుధాకర్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, ఏడీ నాగేశ్వరావు, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, మద్దు ప్రేమజ్యోతి బాబు పాల్గొన్నారు.

- గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆర్డీ డాక్టర్ స్వర్ణవిజయగౌరి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డీడీ అంజయ్య, సూపరింటెండెంట్లు రాజ్‌కుమార్, సుధీర్, ఏపీ ఎన్జీవో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్, పి.జయపాల్, బి.సుబ్బారావు, బి.శ్యామ్ అనిల్ పాల్గొన్నారు.
- గుంటూరు వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి పద్మావతీదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పలువురు బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

నెహ్రూనగర్: భారత రాజ్యాంగ విలువలు ప్రజలందరికీ విస్తృతంగా తెలియజేయాల్సిన అవశ్యకత ఉందని 4వ అదనపు జిల్లా జడ్జి శ్రీరామ్ గోపాల్ పేర్కొన్నారు. దళిత్ స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ ఆధ్వర్యంలో ఏసీ కాలేజ్ ఆఫ్ లా క్యాంపస్‌లో రిపబ్లిక్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి శ్రీ రామ్ గోపాల్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే రాజ్యాంగం కాపాడబడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ ఉదయలక్ష్మి, ఐఆర్ఎస్ రాజేశ్వరరావు, లా ఆచార్యులు ఎ. సుబ్రహ్మణ్యం , హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ సయ్యద్ బాబు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో వేడుకలు

గుంటూరు మెడికల్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అంబేడ్కర్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు అమ్మిశెట్టి ఆంజనేయులు, రాచమల్లు భాస్కరరావు, చరక కుమార్ గౌడ్, పాలపాటి రవికుమార్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, ఈమని మాధవరెడ్డి, వెలగలేటి గంగాధర్ పాల్గొన్నారు.

ప్రపంచంలోనే గొప్పది భారత రాజ్యాంగం

పట్నంబజారు: స్వేచ్ఛ, లౌకికవాదం, ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా చెప్పారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఆయన కార్యాలయంలో నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడుతో కలిసి మువ్వెన్నల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పొన్నూరు రోడ్డులోని అంజుమన్ ఇ–ఇస్లామియా పాఠశాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాత బస్టాండ్ ఇక్బాల్ మసీదు వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ చైర్మన్ అబ్దుల్ కర్నుమా, వైఎస్సార్ సీపీ మహిళా నేత నూరిఫాతిమా, కార్పొరేటర్లు మెహమూద్, ఖాజామొహిద్దీన్ చిష్టి, ఆబీద్ బాషా, రవి, మీరావలి, యర్రి ధనలక్ష్మి, పఠాన్ రిహానా, వైఎస్సార్ సీపీ నేతలు భాస్కర్, యర్రి సాయి, లియాఖత్, వెంటేశ్వరరావు, సుబ్బారెడ్డి, అబ్దుల్ సలాం, మున్వర్, ఫరూక్, ఆదినారాయణరెడ్డి, సుబ్బులు, లక్ష్మి, అఫ్రోజ్, అన్నపూర్ణ, స్వర్ణ, ఉమామహేశ్వరరావు, టోపీబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కార్యాలయంలో వేడుకలు

పట్నంబజారు: భారత రాజ్యాంగం ఎంతో ఉన్నతమైదని, రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), డెప్యూటీ మేయర్ షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, పార్టీ నేత బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, యువజన విభాగం నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, గనిక ఝాన్సీ, డాక్టర్ వై. షేక్, కాకి శ్రీను పాల్గొన్నారు.



ఆర్టీసీ సిబ్బందికి అవార్డు అందిస్తున్న జిల్లా అధికారి విజయగీత



దివ్యాంగునికి సరుకులు అందిస్తున్న వాసవీ హోల్ సేల్ క్లాత్ మార్కెట్ సభ్యులు



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, రామకృష్ణ తదితరులు



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న సీజీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్

ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు

పాత గుంటూరు: ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయ ప్రాంగణాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

- అమరావతి రోడ్డులోని ఎస్‌వీవీ హైస్కూల్‌లో సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ వి. అంకినీడు ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యక్షుడు త్రిపురనేని మల్లేశ్వరరావు, హెచ్ఎం పి. దేవరాజు, జీఎస్టీ అధికారులు షేక్ ఖాన్ సాహెబ్, పి. కోటేశ్వరరావు, గమ్మిడి సీతారామయ్య పాల్గొన్నారు.
- జిన్నా టవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొల్లపూడి కాశీ వెంకట రాంబాబు, కార్యదర్శి అన్నా పూర్ణచంద్రరావు, ఆతుకూరి నగేష్, కొత్తూరి వెంకట్, ఉపాధ్యక్షులు రంగా రామకృష్ణ, టి.ఎల్.వి. వీరాంజనేయులు, షరాబు కృష్ణమూర్తి, మిట్టపల్లి వెంకటనారాయణ పాల్గొన్నారు.
- ఆర్టీసీ బస్టాండ్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి జి. విజయగీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలోని ఐదు డిపోల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 30 మంది సిబ్బంది, జిల్లాస్థాయిలో ఆరుగురికి అవార్డులను అందించారు. కార్యక్రమంలో ఉప సహాయ సీఎంఈ నర్రా శ్రీనివాసరావు, ఏటీయం సత్యనారాయణ, పీఓ పి. మాలతి, సిబ్బంది పాల్గొన్నారు.
- వాసవీ హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చామర్తి గోపాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి కె. సురేష్, కోశాధికారి సాంబశివరావు, హనుమాన్ ఆదర్శ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.
- కొత్తపేట శ్రీ జగన్నాథస్వామి దేవస్థానం ఆవరణలో జాతీయ జెండాను దేవస్థానం సహాయ కమిషనర్ డి. శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జయప్రకాశ్‌రెడ్డి, ధరకర్తల మండలి సభ్యులు విశాలాక్షి, వెంకటజ్యోతి, నరేష్ కుమార్, రామకోటేశ్వరరావు, వెంకటరత్నం, శ్రీనివాసులు, అనిత, శివ కుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ డొక్కా, మేయర్ కావటి, ఎమ్మెల్యేలు ముస్తఫా, గిరి



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, మేయర్ కావటి తదితరులు



వేడుకల్లో మాట్లాడుతున్న డాక్టర్ ప్రభావతి



చాంబర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీరామ్ గోపాల్

క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్‌పై సిమ్స్‌లో సదస్సు

గుంటూరు మెడికల్: క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్ అండ్ ఫార్మాకో విజిలెన్స్ యాజ్ కెరీర్ ఆపర్చ్యునిటీస్ అనే అంశంపై గుంటూరు మంగళదాస్‌నగర్‌లోని సిమ్స్ ఫార్మసీ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ డ్రగ్ సేఫ్టీ అసోసియేట్ సుప్రజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫార్మసీ రంగంలో అవకాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.తంగబాలన్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిమ్స్ ఫిజియోథెరఫీ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ఇబ్రాయిల్‌పేట అర్బన్ పీహెచ్‌సీలో ఉచిత స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వ్యర్థాల్ని సేకరించారు. కార్యక్రమంలో సిమ్స్ కళాశాల సెక్రటరీ డాక్టర్ బి.శివశిరీష, డైరెక్టర్ భరత్ రెడ్డి, ఫిజియోథెరఫీ ప్రిన్సిపాల్ క్రిస్టి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్ముల విగ్రహాలను శుభ్రం చేశారు.



ర్యాలీ పాల్గొన్న సిమ్స్ విద్యార్థులు

వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

పాత గుంటూరు: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి అక్రమంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాల్ని పూర్తిగా రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నగరంపాలెంలోని మస్తానయ్య దర్గా సెంటర్ నుంచి చుట్టుగుంట వరకు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రైతుల రుణాలు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లు వెనక్కు తీసుకోవాలని కోరారు. రైతుల మోటార్లకు మీటర్లు వద్దని, అన్ని పంటలకు బీమా పథకం చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం, ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులన్నీ కేంద్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, సహాయ కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పాళ్ల శివశంకరరావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కోట మాల్యాద్రి, రైతు సంఘం అధ్యక్షుడు జొన్నా శివశంకర్, కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బి. శశి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చిన్నిపోతుల శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు ఆకిటి అరుణ్ కుమార్, సీహెచ్.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం నిర్ణయంతో ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

నెహ్రూనగర్: ప్రైవేటు డెవలపర్స్ లేఅవుట్స్‌లో విధిగా ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని గతంలో ఇచ్చిన జీఓ నం.145ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేయడంతో రియల్ ఎస్టేట్ రంగం ఊపిరి పీల్చుకుందని నెరెడ్కో చైర్మన్, ప్రెసిడెంట్ జి. హరిబాబు, ఎన్.శ్రీ నగేష్ గురువారం సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఐదు శాతం భూమి కేటాయించాలనే నిబంధనలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయిందని, ప్రభుత్వం నిర్ణయంతో ప్రైవేటు డెవలపర్స్‌కి ఎంతో మేలు చేసిన వారయ్యారని పేర్కొన్నారు. సీఎం వై.ఎస్. జగన్‌కు, మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

నెహ్రూనగర్: ప్రైవేటు లే అవుట్స్‌లో ఐదు శాతం ప్రభుత్వానికి కేటాయించాలంటూ ఇచ్చిన జీఓ నం .145ను ప్రభుత్వం రద్దు చేయడం హర్షణీయమని క్రెడాయ్ గుంటూరు అధ్యక్ష, కార్యదర్శులు మామిడి రాము, తియ్యగూర వినోద్‌రెడ్డి గురువారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి ఈ చర్య ఎంతో ఊతం ఇస్తుందని తెలిపారు. నిర్మాణ రంగానికి చేయూతనిచ్చే విధంగా గొప్ప నిర్ణయం తీసుకున్న సీఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మికి ధన్యవాదాలు తెలియజేశారు.

జీజీహెచ్ వైద్యులకు ప్రశంసలు



కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు

గణతంత్ర దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి నుంచి పలువురు జీజీహెచ్ వైద్యులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వైద్యుల్ని సిబ్బంది అభినందించారు.

– గుంటూరు మెడికల్



డాక్టర్ పి. జయంతి



డాక్టర్ జి.దుర్గాప్రసాద్




డాక్టర్ షేక్ నాగూర్‌బాషా



డాక్టర్ జి.రామకృష్ణ



డాక్టర్ జానీ ప్రసాద్



డాక్టర్ సి.అరుణ్‌కుమార్



డాక్టర్ ప్రవీణ్‌కుమార్



డాక్టర్ ఎన్.ఉమాజ్యోతి



డాక్టర్ చంద్రకళ



డాక్టర్ సుధాకర్‌బాబు

యువతి అదృశ్యం

గుంటూరు ఈస్ట్: యువతి అదృశ్యంపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. రత్నపురి కాలనీకి చెందిన మంచు సుజాత కుమార్తె 23 సంవత్సరాల విద్య ఈనెల 25వ తేదీ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుర్తు తెలియని వ్యక్తి మురుగు కాలువలో పడి మృతి చెందిన ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వికలాంగుల కాలనీ 2వ లైనులో ఈనెల 25వ తేదీ మురుగు కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడి ఉండటం గమనించిన స్థానికులు 75వ సచివాలయం వార్డు మహిళ సంరక్షణ కార్యదర్శి డి.మహాలక్ష్మికి సమాచారం ఇచ్చారు. ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి వారు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి మార్చురీకి తరలించారు. మృతదేహం ఉబ్బిపోయింది ఉంది. వివరాలు తెలియలేదు.